


# నవభూమి

## జిల్లా అనుబంధం

07 సెప్టెంబర్,2025 ఆదివారం పేజిలు:10

www.epaper.navabhoomi.in


# భద్రాచలం వద్ద గోదావరి నదిలో గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బంది చర్యలు

- గోదావరి నది కరకట్ట వద్ద గణేష్ నిమజ్జోత్సవం జరిగే ప్రదేశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్





**భద్రాచలం ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:** గణేశ్ నవరాత్రులు ముగించుకొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలియజేసారు. ఈ రోజు నిమజ్జనం జరిగే ప్రదేశాలను జిల్లా ఎస్పీ సందర్శించారు. అక్కడ ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు. నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు మరియు నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయనున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు,బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు. ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచనలను పాటించాలని కోరారు. చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో, శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి కూడా ఎక్కువ మొత్తంలో భద్రాచలానికి నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టడమైనదని తెలియజేసారు.

# గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ చర్యలు ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం సెప్టెంబర్ 6 నవభూమి ప్రతినిధి:** గణేశ్ నవరాత్రులు ముగించుకొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎస్పీ రోహిత్ రాజు తెలియజేసారు. శనివారం నిమజ్జనం జరిగే ప్రదేశాలను జిల్లా ఎస్పీ సందర్శించారు. అక్కడ ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు. నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు,ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు మరియు నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయనున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు,బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు. ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచనలను పాటించాలని కోరారు. చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో, శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి కూడా ఎక్కువ మొత్తంలో భద్రాచలానికి నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టడమైనదని తెలియజేసారు.



# జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలి

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఘనంగా జర్నలిస్టు డే వేడుక





**కొత్తగూడెం సెప్టెంబర్ 6 నవభూమి ప్రతినిధి:** జర్నలిస్టులు ప్రజలకు,ప్రభుత్వానికి వారదులుగా పనిచేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. జర్నలిస్టు డేని పురస్కరించుకుని శనివారం క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసిన ఆయన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషాతో కలిసి పలువురు జర్నలిస్టులకు పాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి ఎంతో విలువలతో కూడినదని, సమసమాజ స్థాపన కోసం జర్నలిస్టులు అనునిత్యం కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పరిపాలనలో లోటుపాట్లు జరిగినప్పుడు, అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడినప్పుడు, దోపిడీ పెరిగిపోయినప్పుడు జర్నలిస్టులు వాటిపై అక్షర యుద్ధం చేయాలని, వ్యవస్థను, వ్యక్తులను గాడిలో పెట్టేందుకు కృషి చేయాలన్నారు. మారుతున్న కాలనుగునంగా జర్నలిస్టు వృత్తిలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయని, వృత్తి నియమాలను పాటిస్తూ విషయ పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంచుకుంటూ నైపుణ్యతను ప్రదర్శించాలన్నారు. కొత్తగూడెం నియోజకవర్గాభివృద్ధికి ప్రభుత్వాన్ని ఒప్పించి పెద్ద ఎత్తున నిధులు తెస్తున్నామని, వివిధ అభివృద్ధి పథకాలు కొనసాగుతున్నాయని అన్నారు. మరింత అభివృద్ధి చేసుకునేందుకు ప్రతీ అంశంపై దృష్టి సారించామని, నియోజకవర్గాభివృద్ధికి జర్నలిస్టుల సూచనలు, సలహాలు కూడా అందించాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఇప్పటికే ప్రభుత్వ పెద్దలతో చెప్పామని, అనునిత్యం పని ఒత్తిడితో ఉండే జర్నలిస్టులు ఆరోగ్యాల పట్ల, కుటుంబాల పట్ల శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఎంతో కాలంగా విలేకరులు ఎదురుచూస్తున్న ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించేందుకు కృషి మొదలు పెట్టామని, దీనిపై ఇప్పటికే కలెక్టర్ తో పలు దఫాలుగా చర్చించామని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో కార్యరూపం దాల్చేందుకు ప్రయత్నింస్తామని చెప్పారు. అర్హులైన ప్రతీ ఒక్క జర్నలిస్టుకు ఇంటి జాగా వచ్చేందుకు తన వంతు ప్రయత్నం తప్పకుండా ఉంటుందని, దీనిలో ఎలాంటి సందేహాలకు తావులేదన్నారు. నాగాచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విలేకరులు మోటమర్రి రామకృష్ణ, జనుమాల రమేష్, పండా సత్యానంద్, కాగితపు వెంకటేశ్వరరావు, దాసరి వెంకటేశ్వరావు, కల్లోజి శ్రీనివాస్, లక్ష్మణ్ రావు, శశి, గోవింద్, సతీష్, నరసింహారావు, రాజేష్, ఈశ్వర్, నవీన్ కుమార్ అనుపమ తదితరులు పాల్గొన్నారు.



# మిర్చి నాట్లు పరిశీలించిన కామేపల్లి ఏఓ



**కామేపల్లి,నవభూమి,సెప్టెంబర్ 6 :** కామేపల్లి మండలంలో ముమ్మరంగా మిర్చి నాట్లు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో రైతులకు మిర్చి నాట్లలో అనుసరించాల్సిన మెలకులపై మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి శనివారం క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. పలు సూచనలు కూడా చేశారు.ఆరు వారాల వయసు గల మొక్కలను నాటుకోవాలని, ప్రొట్రేలు లలో నారు పెంచుకున్నట్లయితే నారు దృఢం గా పెరగడంతో పాటుగా నారు కుళ్ళు,పైర స్ తెగులు ఆశించే అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపారు.నారు నాటే విధానంలో సూచనలు పాటించాలని కోరారు.6 వారాల వయసుగల నారును 200 లీటర్ల నీటికి 400 గ్రాముల అజో స్పిరిల్లం o400 గ్రాముల ఫోస్ఫో బ్యాక్టీరి యా కలిపిన ద్రావణంలో 10 నుంచి 20 నిమిషాలు వేర్లు ముంచి నాటుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు ధరా వత్ సంతోష్,భూక్యా లకపతి,సపావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక లావాదేవీల విషయమై వ్యక్తి ఆత్మహత్య

**కారేపల్లి, నవభూమి , సెప్టెంబర్6:** స్నేహితుల మధ్య ఆర్థిక లావాదేవీల విషయమే విభేదాలు వచ్చి మనస్థాపం చెందిన గడిపర్తి శ్రీనివాస్(53) అనే వ్యక్తి పురుగుమందు త్రాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఇల్లందు, కారేపల్లి మండలాలలో సంచలనం సృష్టించింది. దీనికి సంబంధించి మృతి భార్య గడిపర్తి రమ పిర్యాదు ప్రకారం.. కారేపల్లి మండలం మొట్లగూడెంకు చెందిన గడిపర్తి శ్రీనివాస్ రియల్ ఎస్టేట్, కాంట్రాక్ట్ పనులు నిర్వహిస్తున్నారు. ఇల్లందు కు చెందిన మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు కు మధ్య రియల్ ఎస్టేట్, వ్యక్తిగత ఆర్థిక లావాదేవీల ఉన్నాయి. కొంత కాలంగా ఇద్దరి మధ్య ఆర్థిక లావాదేవీల విషయమే వివాదం నడుస్తుంది. రూ.1.50 కోట్లు రావాలని గడిపర్తి శ్రీనివాసరావు తెల్పుతుండటో ఈ విషయమై శుక్రవారం ఖమ్మంలో బంధువుల సమక్షంలో పంచాయతీ నిర్వహించారు. ఆర్థిక మోస పోవటంతోపాటు పంచాయతీ లో దమ్మాలపాటి ప్రసాద్ అనే వ్యక్తి వ్యక్తిగతం దూషించటంతో మనస్థాపంతో శ్రీనివాసరావు స్వంత గ్రామంలో మొట్లగూడెంలోని తన చేను వద్దకు కారులో చేరుకోని పురుగుమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీనికి సంబంధించి భార్య గడిపర్తి రమ పిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై బైరు గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్‌ను సన్మానించిన హరిత దీక్ష వ్యవస్థాపకులు రాజశేఖర్

**కొత్తగూడెం సెప్టెంబర్ 6 నవభూమి ప్రతినిధి:** ఉపాధ్యాయులు దినోత్సవం సందర్భంగా ఐటిడిఎ పిఓ రాహుల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న ప్రకృతి ప్రేమికులు కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయుడు మాళోత్ బాలు నాయక్.,బ్రహ్మ కుమారి ఈశ్వరీయ విద్యాలయం బాబుకాంప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ సన్మానం పొందారు. ఈ సందర్భంగా ప్రకృతి హరిత దీక్ష అండ్ గ్రీన్ మోటార్ వెహికిల్ గార్డెన్, వ్యవస్థాపకులు, సింగరేణియన్ (మన్ కీ బాత్) రాజశేఖర్ ఆయనను ప్రత్యేకంగా సత్కరించారు.



# ఉత్తమ ఉపాధ్యాయుడిగా నాగరాజు

**ఎర్రుపాలెం,నవభూమి,సెప్టెంబర్ 6 :** మండల పరిధిలోని జమలాపురం గ్రామా నికిచెందిన వెల్లంకి నాగరాజుఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా శుక్రవారం అవార్డును అందుకున్నారు.పేద కుటుంబంలోపుట్టిన నాగరాజు ఉన్నత విద్యాపూర్తి చేసి ఇంటి దగ్గర పేద విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ట్యూషన్ చెప్పేవాడు.ప్రభుత్వ ఉద్యోగానికి ప్రయత్నిస్తూ ప్రయివేటు పాఠశాలలో పని చేశాడు.ఉమ్మడి రాష్ట్రం లో 2008 సంవత్సరం ప్రభుత్వం నిర్వ హించిన డిఎస్సిలో నాగరాజు ఉపాధ్యా యుడు ఎంపికై 2010 నవంబర్ 6న జమలాపురం హరిజనవాడ ప్రభుత్వ ఉపాధ్యాయుడు(ఎస్జిటి)గా స్వంత గ్రామం జమలాపురంలోనే ఉద్యోగం సాధించాడు.స్వగ్రామంలో ఉద్యోగం సాధించడం ఆషామాషీ విషయం కాదు, దానికి నాగరాజు నిరంతర అభ్యాసం, కఠోర శ్రమ,సాధించాలనే దృఢ సంకల్పం తోడైంది.ఉద్యోగం వచ్చిన దగ్గర నుంచి 14 సంవత్సరాలు సొంత గ్రామం జమలా పురంలో ఉపాధ్యాయుడుగా పనిచేశారు. తాను పనిచేసే ప్రాథమిక పాఠశాల రూపు రేఖలు మార్చేశారు.రాజకీయాలకు అతీతంగా గ్రామంలోని పెద్దలు,దాతల సహకారంతో తాను పనిచేస్తున్న పాఠశాల ను కార్పొరేట్ స్థాయికి తీసుకొచ్చారు. విద్యార్థులను ప్రభావితం చేసేలా,అవసర మైనసంక్షిప్తసమాచారాన్ని తరగతి గదిని, పాఠశాలనుచిత్రాలతో మార్చారు. పాఠశాల లో దాతల సాయంతో కుర్చీలు,బెంచీలు, బీరువాలు,ఫ్యాన్లు,విద్యార్థులకు అసౌ కర్యం కలుగకుండా మౌలిక వసతులను, నీటికోసం బోర్లను ఏర్పాటుచేశారు.2018 సంవత్సరంలో జిల్లాలో మొట్టమొదటగా తన సొంత ఖర్చులతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా డిజిటల్ క్లాసులను పరిచయం చేసారు. బడిబాట ద్వారా



ప్రయివేటు పాఠశాలల వైపుచూడకుండా ప్రతీసంవత్సరం విద్యార్థుల సంఖ్యను పెంచారు.ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ,విద్యార్థుల్లోలో పాలను సరిచేసివారిప్రతిభనువెలుగులోకితీసుకొచ్చారు.వృత్తిని సేవగా భావించి మంచి మాస్టారు గా విద్యార్థుల్లో,గ్రామంలో పేరును సంపాదించారు.గత సంవత్సరం జరిగిన సాధారణ బదిలీల్లో వెంకటాపురం ప్రాథమిక పాఠశాలకు బదిలీ అయ్యి ఈ సంవత్సరం బడిబాట కార్యక్రమంలో మండలంలో ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక విద్యార్థులను నమోదు చేసిన ఘనతను సాధించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నాగరాజు ఉత్తమ ఉపాధ్యాయపురస్కారం అందుకున్నారు.వ్యక్తిగత,వృత్తి జీవితంలో తోటిఉపాధ్యాయులకుఆదర్శంగానిలిచిన నాగరాజును ఉత్తమ ఉపాధ్యాయుడుగా ప్రభుత్వం ఎంపిక చేయడం పట్ల ప్రతి ఒక్కరు అభినందనలు తెలిపారు.

# వినాయక శోభాయాత్రలో మల్లి బాబు యాదవ్

**కామేపల్లి, నవభూమి,సెప్టెంబర్ 6 :** కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామం లోని కొత్త కాలనీసెంటర్ లో అత్యంత భక్తిశ్రద్ధలతో,భారీ సెట్టింగ్ లతో గణేష్ నవరాత్రి ఉత్సవములు నిర్వహించారు.శనివారం గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేయడానికి శోభాయాత్ర జరిగింది.ఈ కార్యక్రమాన్ని మాజీ జెడ్పిటిసి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రారంభించారు. శాంతియుత వాతావరణం లో భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవములు జరిపిన కమిటీ సభ్యులను మల్లి బాబు యాదవ్ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ గ్రామాలలో నగరాలలో పల్లెలలో గతంలో వినాయక మండపాలు కేవలం ఒకటి రెండు మాత్రమే ఉండేవి.కానీ నేడు ఒకే వీధిలో రెండు మూడు విగ్రహాలను నెలకొల్పడం చాలా మంచి సాంప్రదాయమైనప్పటికీ, ప్రశాంతమైనవాతావరణంలో ఉత్సవాలు జరిగితే సంతోషంగా ఉంటుందని, తెలిసి తెలియక కొంతమంది అల్లరి చేస్తేనే ఇబ్బందులు ఎదురవుతాయని, ఎక్కడ అలాంటి ఘర్షణకు అవకాశం ఇవ్వకూడదని, ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని జరుపుకోవాలని యువకులకు సూచించారు. గణనాథుడు కొలువైన రోజు నుండి గ్రామాలలో వాతావరణం అనుకూలంగా ఉండి వర్షాలు సమృద్ధిగా పడి చెరువులో కుంటలు నిండిపోయాయని హర్షం వ్యక్తం చేశారు.రాబోయే రోజులలో కూడా గణనాథుని ఆశీర్వాదాలు వల్ల గ్రామాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వానలు కురిసి, పాడి పంటలతో, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, భగవంతుని ప్రార్థిస్తున్నట్లు మల్లి బాబు యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొ ని గణనాథునికి నీరాజనాలు సమర్పించారు.మీ అమ్మ దగ్గరకు వెల్లి



మల్లీ రావయ్యా అని, గణపతి బప్పా మోరియా, జై బోలో గణేష్ మహారాజ్ కు జై అంటూ నినాదాలతో గణనాథుని కి వీడ్కోలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బానోత్ నరసింహ నాయక్,మేకల లక్ష్మీనారాయణ,భూక్య నాగేంద్రబాబు,బాదావత్ నాగరాజు,బోడ గణేష్,గు గులోతు కిషన్,బోడ రాజు,పాడిబండ్ల ప్రసాద్, దేరంగుల తిరపయ్య,రాయల నాగ శంకర్,బోడ గణేష్,తురక బిక్షం,రాయల ఉపేందర్, తురక రవి,హరి , గౌడుగు సాయి,మంజుల వెంకన్న, భాస్కర్, బత్తుల ఉమారాజు, మంజుల రామారావు,గంట శ్రీను, బత్తుల వెంకన్న,ఎంట్ర సత్యం, గుగులోత్ రవి, మహిళలు,యువకులు భారీగా పాల్గొన్నారు.

# గ్రీన్ భద్రాద్రి వారితో కలిసి పదివేల మొక్కలు నాటేందుకు కృషి చేస్తా

## ■ భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి. శివ నాయక్



**భద్రాచలం ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం కోర్టు ఆవరణలో మొక్కలు నాటడానికి, ముఖ్యఅతిథిగా విచ్చేసిన భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ వి. శివ నాయక్ గారు మాట్లాడుతూ, గ్రీన్ భద్రాద్రివారు నిస్వార్థంగా మొక్కలు నాటుతూ, వాటిని సంరక్షిస్తూ, భద్రాచలాన్ని పచ్చని భద్రాద్రిగా మార్చడానికి చేస్తున్న కృషి వెలకట్టలేనిదని, తన వంతుగా గ్రీన్ భద్రాద్రి వారితో కలిసి సంవత్సర కాలంలో 10 వేల మొక్కలు నాటడానికి సహకరిస్తానని, పర్యావరణాన్ని కాపాడటానికి ప్రతిఒక్కరు కృషి చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, కోశాధికారి పూస రవికుమారి, పాస్ట్ ప్రెసిడెంట్స్ పల్లింటి దేశప్ప, భోణాల నాగ సూర్యనారాయణ, బోగాల శ్రీనివాస రెడ్డి, కామిశెట్టి కృష్ణార్జునరావు, ఉమాశంకర్ నాయుడు, గంగాధర వీరయ్య, సీనియర్ అడ్వకేట్ రమణారావు, ప్రియాంక, పి. లలిత, పచ్చిపులుసు సుబ్బారావు, రాసమళ్ళ రాము, భూక్యా రంగా,బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాసాచారి, న్యాయవాదులు పడిసిరి శ్రీనివాస్, బండారు రమేష్, గౌతమ్, శివకృష్ణ, లక్ష్మణ్, కోర్ట్ సూపరింటెండెంట్ రామచంద్ర రావు, కోర్ట్ సిబ్బంది, కోర్ట్ కానిస్టేబుల్స్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ హెడ్మాస్టర్‌గా జ్యోతిశ్రీ



ఎర్రుపాలెం, నవభూమి, సెప్టెంబర్ 5: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ హెడ్మాస్టర్ గా జమలాపురం ఉన్నత పాఠశాల హెచ్ఎం జ్యోతి శ్రీ అవార్డు అందుకున్నారు . ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ మరియు విద్యాశాఖ అధికారి శ్రీజ చేతులమీదుగా జిల్లా స్థాయి ఉత్తమ హెడ్మాస్టర్ గా శనివారం ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో అవార్డును అందుకున్నారు. జ్యోతిశ్రీకి ఈ అవార్డును మండల స్థాయిలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన పాఠశాల హెచ్ఎంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతిశ్రీ మాట్లాడుతూ ఈ అవార్డుకు ఉపాధ్యాయుల సమిష్టి కృషి, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారము వలనే సాధ్యమైందని తెలిపారు. ఈ సంవత్సరం కూడా గ్రామస్తుల అందరి సహకారము పాఠశాలకు అందజేని కోరుతూ 10వ తరగతిలో అందరూ విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు అవుటకు కృషి చేయుట జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జ్యోతి శ్రీ ని పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు

## బ్రహ్మంగారి మండపంలోని బాల గణేషునికి ఘనమైన వీడ్కోలు



**ఖమ్మం, నవభూమి సెప్టెంబర్ 6:** ఖమ్మం నగరం బోనకల్లు రోడ్డు లోని బ్రహ్మంగారి దేవాలయంలో ఏర్పాటు చేసిన బాల గణేష్ నికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనమైన వీడ్కోలు పలికారు. గత 10 రోజులగా విశిష్ట పూజలు అందుకున్న గణనాథుడు శనివారం దమసలాపురం వద్ద ఏర్పాటుచేసిన మున్నేరు నదిలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. డప్పుల మోతలు, కోలాట నృత్యాలు, చిన్నారుల డాన్సులు మధ్య గణనాథుడు గంగమ్మ ఒడిలోఒదిగాడు. ఆలయ కమిటీ చైర్మన్ నేలకొండ వీరాచారి పర్యవేక్షణలో సాగిన బాల గణేష్ శోభాయాత్రలో వైస్ చైర్మన్ నంచర్ల జనార్ధనా చారి, కోశాధికారి నాగార్జున బ్రహ్మం, వేదాస్ జిల్లా అధ్యక్షులు చెన్నోజు పుల్లయ్య చారితో పాటు కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

## తల్లాడ శ్రీకృష్ణ గణేష్ గణనాథుని ఊరేగింపు



**తల్లాడ, నవభూమి, సెప్టెంబర్ 6:** తల్లాడ లో శ్రీకృష్ణ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాథుని ఊరేగింపు నిమజ్జనం సందర్భంగా లడ్డు పాట నిర్వహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో చాలామంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా లడ్డు పాట నిర్వహించగా రూ 6666 లకు తల్లాడ మేజర్ పంచాయతీ మాజీ విడిసి చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి కైవసం చేసుకున్నారు

# శభాష్ కొత్తగూడెం పోలీస్





**కొత్తగూడెం సెప్టెంబర్ 6 నవభూమి ప్రతినిధి:** హైదరాబాద్ తరువాత గణేష్ చవితి సందర్భంగా పెద్ద ఎత్తున మండపాలు ఏర్పాటు చేసి, అత్యంత వైభవంగా గణేష్ నవరాత్రులు నిర్వహిస్తారు. అంతే కాకుండా నిమజ్జనం రోజు కొత్తగూడెంలో శోభా యాత్ర కూడా అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలని సజావుగా, సాఫిగా, సేఫ్ గ జరగటానికి దీని వెనుక పోలీసుల కృషి, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతో ఉంటుంది. నవరాత్రులు ప్రారంభానికి ముందు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆయా సబ్ డివిజన్ అధికారులు సబ్ డివిజన్ వారీగా ఉత్సవ కమిటీ సభ్యులు, ఇరు మతాల పెద్దలతో ముందుగా సమావేశాలు ఏర్పాటు చేసి తగిన సూచనలు, సలహాలు ఇస్తారు. మండపాల నిర్వహించడం, వాటి అనుమతుల తదితర విషయాల్లో పోలీసులు ఎప్పటికప్పుడు తగిన సలాహాలు ఇస్తుంటారు. శోభా యాత్ర రోజు కొత్తగూడెం లో పెద్ద పండుగ వాతావరణం ఉంటుంది. కొత్తగూడెం లో వేదిక ఏర్పాటు చేసి, నిమజ్జనం కు తరలే విఘ్నేశ్వరుడికి వీడ్కోలు పలుకుతారు. ఈ సందర్భంగా కొత్తగూడెం లో ట్రాఫిక్ మళ్లింపు, సజావుగా విగ్రహాలు భద్రాచలం గోదావరి ఒడికి తరలింపులో పోలీసులు కీలక పాత్ర ఉంటుంది. కొత్తగూడెం, తరువాత, నిమజ్జనం జరిగే భద్రాచలం లో పోలీసుల పాత్ర మరింతగా ఉంటుంది. ఎస్పీ రోహిత్ రాజు ఇప్పటికే రెండు, మూడు సార్లు భద్రాచలం వెళ్లి అక్కడి ఏర్పాట్లు పర్యవేక్షించి వచ్చారు. కొత్తగూడెం నుండీ చాలా మంది పోలీసు సిబ్బంది, అధికారులు హైదరాబాద్ నిమజ్జనం డ్యూటీ కి వెళ్తారు. మిగిలిన వాళ్ళతోనే జిల్లా లో నిమజ్జనం ఏర్పాట్లు చేయాలి. ఉన్న వారిని సమర్ధవంతంగా వినియోగించి శాంతిభద్రతలు, బందోబస్తు చేయాల్సి ఉంటుంది. కొత్తగూడెం, డి ఎస్పీ రహమాన్, సీఐ లు శివ ప్రసాద్, కరుణాకర్, ట్రాఫిక్ ఎస్సై గడ్డం ప్రవీణ్, ఎస్సై లు రమణా రెడ్డి తదితరరులు, శసిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు, మార్గమద్యం లో పాల్వంచ పోలీసులు భద్రాచలం లో ఏ ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, సీఐ నాగరాజు తమ విధులు సమర్ధవంతంగ నిర్వహించి ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా చూశారు. జిల్లాలో ఈ ఏడాది 350 చోట్ల నవరాత్రి మండపాలు ఏర్పాటు చేశారు.

## ఖమ్మం - దేవరపల్లి నేషనల్ హైవే, ఖమ్మం జిల్లాకు వరం









**ఖమ్మం సెప్టెంబర్ 6 నవభూమి ప్రతినిధి:** సూర్యాపేట - దేవరపల్లి నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే పనులను రాష్ట్ర వ్యవసాయ, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం పరిశీలించి, అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. దంసలాపురం వద్ద, ఎంట్రీ ఎగ్జిట్ పనులు పురోగతిని, మున్నేరు బ్రిడ్జి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఖమ్మం నుండీ దేవరపల్లి నేషనల్ హైవే గేమ్ చేంజర్‌గా మారనుందన్నారు. ఉత్తర, దక్షిణ భారతాన్ని కలుపుతూ కనెక్టింగ్ హైవేగా ఖమ్మానికే కాదు తెలంగాణ కు గేమ్ చేంజర్ గా మారుతుందిన్నరు. ఖమ్మం నుంచి రాజమండ్రి గంటన్నర సమయంలో ప్రయాణం చేయొచ్చని, సూర్యాపేట నుంచి విజయవాడ వెళ్లకుండా ఖమ్మం మీదుగా వైజాగ్ గోదావరి జిల్లాల వారు ఒడిషా వెళ్ళేవారు ప్రయాణం 150 కిలో మీటర్లు తగ్గుతుందన్నారు. ఖమ్మం నగరం దంసలాపురం ఎగ్జిట్ ముందే ప్లాన్ లో లేనందున పనులు ఆలస్యం అవుతోందన్నారు. ఎగ్జిట్ పనులతో పాటు మున్నేరు బ్రిడ్జి రైల్వే ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు నవంబర్ నాటికి పూర్తవుతాయని, కొత్త ఏడాదిలో నేషనల్ హైవే పై ప్రయాణాలు సాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఖమ్మం నుంచి కల్లూరు వరకు వ్యవసాయ పనులకు ఇబ్బందులు లేకుండా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని హైవే అధికారులను ఆదేశించారు. రూ.3500 కోట్లతో నేషనల్ హైవే పనులు సాగుతున్నాయని ఖమ్మం - దేవరపల్లి నేషనల్ హైవే ఖమ్మం జిల్లా కు వరంగా మారనుంది.

## రంగదాముని చెరువు వద్ద వినాయక నిమజ్జన సందడి

### ■ సెల్‌ఫోన్‌లలో సెల్ఫీలు, వీడియో దృశ్యాల చిత్రీకరణలో యువత బిజీ బిజీ

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 6 :** కూకట్ పల్లిలోని రంగదాముని చెరువు వద్ద వినాయక నిమజ్జనం సందర్భంగా సందడి వాతావరణం నెలకొంది. గణేష్ మండప నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాది మంది ప్రజలు, యువత చెరువు వద్దకు తరలివచ్చారు. నిమజ్జనానికి తరలివచ్చిన విగ్రహాల ఊరేగింపు, డప్పుల మోత, యువకుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకను చూసేందుకు వచ్చిన యువత, ప్రజలు తమ సెల్‌ఫోన్‌లలో ఈ దృశ్యాలను వీడియోలు తీయడం, సెల్ఫీలు దిగటం చూపరులను ఆకట్టుకుంది. నేటి డిజిటల్ యుగంలో, సాంప్రదాయ వేడుకలకు సాంకేతికత జోడించి ఈ క్షణాలను వీడియోల రూపంలో భద్రపరచుకోవడం ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది. రంగదాముని చెరువు పరిసరాలు పూర్తిగా పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించాయి. స్థానిక పోలీసులు, అధికారులు నిమజ్జనం సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేసి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

# జర్నలిస్టులను సన్మానించిన గుండాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**గుండాల సెప్టెంబర్ 6 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండల కేంద్రంలో జర్నలిస్ట్ డే సందర్భంగా మండలానికి చెందిన సీనియర్ మరియు జూనియర్ పాత్రికేయులను పొంగులేటి పాయం యువసేన కాంగ్రెస్ పార్టీ గుండాల మండల కో -ఆర్డినేటర్ ఖదీర్ ఆధ్వర్యంలో షాల్వా కప్పి సన్మాయించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మరియు ప్రభుత్వాలకు వారధిగా పని చేస్తూ..ఎన్ని ఇబందులు ఎదురైయినా ప్రజల తరపున నిలబడుతూ ఎన్నో ఏళ్లుగా జర్నలిస్ట్ గా సేవలు అందిస్తున్న ప్రతీ ఒక్క పాత్రికేయుడికి ధన్యవాదములు తెలిపారు. గన్ను కన్నా బలమైన ఆయుధం పెన్ను అని దానిని సరైన మార్గంలో ఉపయోగించి మండల అభివృద్ధి కి కృషి చేస్తున్న మన జర్నలిస్ట్ ల పని తీరుని కొనియాడారు. ఈ మధ్య కొంత మంది అక్షరాలు రాయడం రాకున్నా వారి వ్యక్తిగత స్వలాభం కోసం జర్నలిజాన్ని వక్రీకరించె విధంగా వ్యవహరిస్తున్నారు అని అలాంటి చర్యల వలన నిజమయిన జర్నలిస్ట్ ల విలువలు కోల్పోతున్నారని వాపోయారు. అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకి వెన్ను ధనుగా నిలబడి మన ప్రాంత సమస్యలను వెలికి తీస్తు అభివృద్ధి లో మీ వంతు పాత్ర బలంగా ఉండాలని అలాగే ప్రభుత్వం నుండి నిజాయితీ ని భట్టి, సీనియర్ ని భట్టి జర్నలిస్ట్ లకు కూడా ఏమైనా పథకాలు కేటాయించే ఆలోచనలు చేయాలని జర్నలిస్ట్ ల తరుపున ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నటుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఊకే బుచ్చయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దార అశోక్, సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య,మోకాళ్ళ బుచ్చయ్య, ముత్తాపురం మాజీ ఉప సర్పంచ్ మోకాళ్ళ శంకర్, రోళ్లగడ్డ మాజీ ఉప సర్పంచ్ అజ్మీరా మోహన్, నాయకులు వాజీద్, నూనావత్ రవి,గుర్రం పుష్పరాజ్ ఈసం భద్రయ్య, పూనెం లక్ష్మి, జర్పుల సక్రు, గడ్డం రాజేష్, బొంగు చంద్రశేఖర్ నాయకులు పాల్గొన్నారు

## 7న హైదరాబాదులో ఐఎఫ్‌టియు రాష్ట్ర సదస్సు

**గుండాల సెప్టెంబర్ 6 నవభూమి:** కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీమ్ వర్కర్లందర్నీ పర్మినెంట్ చేసి కనీస వేతనం నెలకు రూ.26,000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 7న హైదరాబాదులో జరిగే ఐఎఫ్టియు రాష్ట్ర సదస్సును కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐఎఫ్టియు గుండాల ఏరియా కమిటీ కార్యదర్శి యాసారపు వెంకన్న పిలుపునిచ్చారు. శనివారం గుండాల మండల కేంద్రంలో పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజాల ఆరోగ్యం కోసం తమ ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని విమర్శించారు. రెక్కలు తప్ప ఆస్తులు లేని ఈ కార్మికులకు కనీస వేతనాలు కూడ అమలు చేయడం లేదని విమర్శించారు. మురికిలో మునిగి వీధులను శుభ్రం చేస్తున్న సపాయి కార్మికులకు హెల్త్ కార్డులు కూడా ఇవ్వకపోవడం చాలా విచారకరమని అన్నారు. పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యల పరిష్కారానికై సెప్టెంబర్ 7న హైదరాబాదులో నిర్వహించే ఐఎఫ్టియు రాష్ట్ర సదస్సుకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు గడ్డం నాగేష్, తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చింత నరసయ్య కార్మికులు పాల్గొన్నారు.



# నర్రా రమేష్ మృతి పార్టీకి తీరని లోటు

■ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంతాప సభ



**భద్రాచలం ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:** సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు నర్రా రమేష్ మృతి పార్టీకి, కుటుంబానికి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు అన్నారు. పార్టీ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నర్రా రమేష్ మృతికి నివాళులర్పిస్తూ సంతాప సభ నిర్వహించడం జరిగింది. డివైఎఫ్ఐ సీనియర్ నాయకులు పి సంతోష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో వారు మాట్లాడుతూ కామ్రేడ్ నర్రా రమేష్ విద్యార్థి,యువజన,కార్మిక రంగాలలో ఎనలేని కృషి చేశారని అన్నారు. మార్క్సిస్టు పార్టీ నాయకుడిగా నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు అనేక ఆటుపోట్లను ఎదుర్కొని నిలిచారని అన్నారు. ప్రజా సమస్యలపై అనేక మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. కామ్రేడ్ నర్రా రమేష్ అనారోగ్యంతో అకాలంగా మృతి చెందడం పార్టీకి కుటుంబానికి తీరనిలోటని అన్నారు. సిపిఎం పార్టీ భద్రాచలం పట్టణ కమిటీ తరఫున సంతాపాన్ని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా, 17వ వార్డు కన్వీనర్ డి రామకృష్ణ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు యు జ్యోతి, ఎన్ నాగరాజు, కుల గాని రమేష్, కోరాడ శ్రీనివాస్, ఎస్ భూపేంద్ర, కుంజా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏచూరి సీతారాం ప్రథమ వర్ధంతి

■ మతతత్వ, ఫాసిస్ట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడటమే కామ్రేడ్ ఏచూరికి మనమిచ్చే ఘన నివాళి

■ సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి



**భద్రాచలం ఆగస్టు 6 నవభూమి ప్రతినిధి:** దేశంలో మతతత్వ, ఫాసిస్టు శక్తులు బలపడుతున్నాయని వాటికి వ్యతిరేకంగా పోరాడటమే కామ్రేడ్ సీతారాం ఏచూరి కి మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ 19వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో వార్డు కన్వీనర్ డీ కనక శ్రీ అధ్యక్షతన జరిగింది. ముందుగా ఏచూరి చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు మూంద్రు ఝాన్సీ పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో స్వామి మాట్లాడుతూ దేశంలో మత ఉన్మాద శక్తులు ప్రజల మధ్య మతం పేరుతో చిచ్చు పెడుతున్నారని, దేశసమైక్యతను, ఐక్యతను విచ్చిన్నం చేస్తుందని అన్నారు. దేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ మౌలిక అంశాలను ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఫెడరలిజం, సామ్యవాదం లను ధ్వంసం చేస్తోందని అన్నారు. ఎలక్షన్ కమిషన్, సిబిఐ, ఐడి మొదలగు స్వయం ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని అన్నారు. బీహార్ లో ఓట్లను తొలగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని విమర్శించారు. కామ్రేడ్ ఏచూరి గారు దేశ సమైక్యత, సమగ్రత కోసం పాటుపడ్డారని అన్నారు. మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా ప్రజాతంత్ర లౌకిక శక్తులను ఐక్యం చేసేందుకు ప్రత్యేకంగా కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తితో మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అదే ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ వర్ధంతి సభలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు నాదెళ్ల లీలావతి, శాఖ కార్యదర్శి కాక రమణ, జి.నాగలక్ష్మి, సింగ్ కోటేశ్వరరావు,బేగం, హైమావతి, చోటిమా, దేవి, వీరభద్రం, శ్రీనివాసరావు, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

## టీచర్స్‌డే దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులకు ఘన సన్మానం







**తల్లాడ, నవభూమి, సెప్టెంబర్ 6:** తల్లాడ లైన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈరోజు బాలభారతి విద్యాలయం నందు ఎంఈఓ ఎన్ దామోదర్ ప్రసాద్, కోటగిరి ప్రవీణ్, ఉంగరాల వెంకటేశ్వరరావు మరియు మిగిలిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించుకోవడం మాకు ఆనందంగా ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రెటరీ ధారా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులను డాక్టర్స్ గా ఇంజనీర్లుగా వ్యవసాయ అధికారులుగా కలెక్టర్లుగా ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు అందించిన గురువర్యులకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ వారు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మమ్మలను ఈ శాలువాలతో సన్మానించినందుకు మాకు ఎంతో ఆనందంగా ఉంది అని అన్నారు. లైన్స్ క్లబ్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు, డిసి దగ్గుల రాజశేఖర్ రెడ్డి, వేమిరెడ్డి వెంకట్ నారాయణరెడ్డి, సభ్యులు శీలం వెంకటరెడ్డి , కటికి వెంకటేశ్వరరావు, మొదలగువారు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## గార్లలో ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు





**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 6:** గణేష్ విగ్రహ నిమజ్జన వేడుకలు మండల కేంద్రమైన గార్ల తో మండలం పరిధిలోని అయా గ్రామాల్లో శనివారం ఘనంగా జరిగాయి. తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న గణనాథుల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై ప్రతిష్టింపజేసి మేళతాళాలు, నృత్యాలు చేస్తూ గ్రామాల్లో ఊరేగించి పాకాల ఏటి నిమజ్జనం చేశారు. కాగా గార్ల ఫ్రెండ్స్ యూత్ క్లబ్ సభ్యులు నిమజ్జనానికి వెళ్తున్న భక్తుల సేద తీర్చేందుకు గార్ల నెహ్రూ సెంటర్ లో శిబిరం ఏర్పాటు చేసి మంచినీళు ,మజ్జిగను అందించారు. కులమతాలకు అతీతంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని పలువురు ఫ్రేడ్స్ యూత్ కమిటీ సభ్యులను పలువురు అభినందించారు

## వెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు



**ఎర్రుపాలెం,నవభూమి,సెప్టెంబర్ 6 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి,అమ్మవార్లు శనివారం ముత్యాల కవచ అలంకార రూపంతో భక్తులకు దర్శనమిచ్చారు.ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ,అర్చకులు రాజీవ్ శర్మ ల ఆధ్వర్యంలో ఘనంగా పంచామృతాలతో సర్వాంగభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి భక్తులు వేలాదిగా వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.భక్తులు స్వామివారి,అమ్మవారి ఆలయాలతో పాటుగా వినాయకుని,ఆంజనేయస్వామి, శివాలయం,అయ్యప్ప స్వామి ఆలయాలను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు.మహిళలు పొంగళ్ళు చేసి స్వామివారికి నివేదన సమర్పించారు.అదేవిధంగా ఆలయ సమీపంలోని శ్రీ వెంకటేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో కొత్తూరు జగన్మోహన్ రావు,సీనియర్ అసిస్టెంట్ సోమయ్య,జూనియర్ అసిస్టెంట్ కృష్ణ ప్రసాద్,వేద పండితులు విజయ కృష్ణ, సాయి అభిలాష్ శర్మ,ముఖ్య అర్చకులు ఎం వెంకటరమణ,మురళీమోహన్ శర్మ, రామకృష్ణ శాస్త్రి,ఎం రఘురామకృష్ణ శాస్త్రి, ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన గడ్డం రవి కుమార్

**ఉప్పల్ -నవభూమి:** పటిష్టమైన నాయకత్వంతో, అకుంఠిత దీక్షాదక్షతలతో, మొక్కవోని పట్టుదలతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రథసారథిగా ఏడాది పూర్తి చేసుకున్న ప్రజా నాయకుడు, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ ను శనివారం సత్యనారాయణమూర్తి, పింగళి ప్రసాద్ ప్రసాద్ యాదవ్,పాషా తదితరులు కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా డిఎస్ నాగేశ్వరరావు



**ఏన్కూర్, నవభూమి, సెప్టెంబర్ 6:** గురుపూజోత్సవం సందర్భంగా ఐటీడీఏ భద్రాచలం గిరిజన భవన్ లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ఏన్కూరు మండలం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మూల పోచారం పాఠశాలలలో తెలుగు భాషోపాధ్యాయులుగా పనిచేస్తున్న డిఎస్. నాగేశ్వరరావు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును బి.రాహుల్ ఐఏఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ భద్రాచలం, డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ వారి చేతులు మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో మొదటి నియామకం పొంది ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ఇర్సులాపురం, రేలకాయలపల్లి,మూల పోచారం పాఠశాలల్లో పనిచేస్తూ 31 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్నానని తెలిపారు.గిరిజన మన్య ప్రాంతంలో గిరిజన విద్యార్థుల కోసం అహర్నిశలు శ్రమిస్తూ నూరు శాతం ఫలితాలు సాధించడంలో కృషి చేస్తూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే అవకాశం నాకు కలిగినందుకు అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.నేను బోధించే సబ్జెక్టులలో నూరు శాతం ఫలితాలు సాధిస్తూ గిరిజన సంక్షేమ శాఖ ప్రాజెక్టు ఆఫీసర్ లచే, డిప్యూటీ డైరెక్టర్ భద్రాచలం, ఖమ్మం వారిచే సన్మానాలు ప్రశంసలు పొందడం వలన నాపై మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావటం పట్ల పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, నాలుగో తరగతి ఉద్యోగస్తులు, శ్రేయోభిలాషులు విద్యార్థిని, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## కిన్నెరసాని గ్రామంలో వంట గ్యాస్‌పై అవగాహన సదస్సు

- వంట గ్యాస్‌తో ప్రమాదాలు నివారించండి
- హెచ్‌పీ గ్యాస్ మేనేజర్ అనంతుల లక్ష్మీనారాయణ



**పాల్వంచ టౌన్ 6 నవభూమి ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ హెచ్ పి సి ఎల్, తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల అధికారుల ఆదేశాల మేరకు ప్రతి హెచ్ పి గ్యాస్ వినియోగదారులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీలు పొందుటకు తప్పనిసరిగా ఈ- కేవైసీఈ చేయించుకోవాలని, మండల పరిధిలోని కిన్నెరసాని గ్రామంలో గ్యాస్ వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్.పి గ్యాస్ మేనేజర్ అనంతుల లక్ష్మీనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ హెచ్ పి సి ఎల్, తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల అధికారుల ఆదేశాల మేరకు హెచ్.పి గ్యాస్ వినియోగదారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీ పొందటానికి తప్పనిసరిగా ఈ- కేవైసీ చేయించుకోవాలని ఆయన తెలిపారు. హెచ్ పి గ్యాస్ కార్యాలయం నుండి వచ్చు డెలివరీ బాయ్ మీ ఇంటి వద్దనే ఈ- కేవైసీ చేసి గ్యాస్ పైప్ తీసుకుని 2021 సంవత్సరానికి ముందు గ్యాస్ కలెక్షన్ తీసుకున్నవారికి 5 సంవత్సరాలు దాటిన వారికి అందరికీ రూ 190 రూపాయలు తీసుకొని పైపు బదిలాయించి మీ గ్యాస్ నెంబర్ కు హెచ్ పి గ్యాస్ ప్యాకేజీ లో పైపు తేదీని అప్డేట్ చేపడుతుందన్నారు. వినియోగదారుడు కారణం చేతైనా ఇంటికి మా కార్యాలయం నుండి మెకానిక్ మాండేటరీ తనిఖీ చేయడానికి వచ్చి మీ వంట గదిలో ఏమి ఉండాలని, ఏమి ఉండకూడదని, గాలి వెలుతురు సరిగ్గా ఉందో లేదో వినియోగదారుడు వాడుతున్న రెగ్యులేటర్, సురక్ష పై, గ్యాస్ పొయ్యి ( స్టవ్ బాగుందాలేదా) మీరు వంట చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఒకవేళ పైపు వినియోగానికి పనికిరాకుండా ఉన్న దానిని వినియోగ కాల పరిమితి అయిపోయిన దానిని బదిలాయించి కొత్త సురక్ష పైప్ బిగించుకోవాలన్నారు. ఈ విధంగా తనిఖీ చేసినందుకు రూ.236రూపాయలు, సురక్ష పైప్ కొత్తది బిగించినటానికి రూ190 రూపాయలు చెల్లించాలని హెచ్.పి గ్యాస్ మేనేజర్ అనంతుల లక్ష్మీనారాయణ తెలిపారు. ఇంటిలో అనుకోకుండా గ్యాస్ లీకేజీ వలన ఏమైనా ప్రమాదాలు జరిగిన యడల కేంద్ర ప్రభుత్వ చమురు సంస్థ హెచ్ పి సి ఎల్ నిబంధనల ప్రకారం వినియోగదారుడుకు జరిగిన నష్టాన్ని ఇన్సూరెన్స్ ద్వారా లబ్ది చేకుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా రూ500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ పొందాలన్నారు. మెకానిక్ ఇచ్చే సూచనలు పాటించి గ్యాస్ వల్ల జరిగే ప్రమాదాలు నివారించ గలరు. ఈ- కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ హెచ్ పి సి ఎల్ అధికారులు సూచించారు. లేనిచో మీకు గ్యాస్ సరఫరాకు ఆటంకం, అనుకోలేని ప్రమాదం ఏవైనా జరిగిన హెచ్.పీ గ్యాస్, పౌర సరఫరాల సంస్థ ఇటువంటి బాధ్యత వహించదన్నారు.

## పినపాక నియోజకవర్గ గిరిజన గ్రామాలలో రహదారుల నిర్మాణానికి

## అటవీశాఖ అనుమతుల కోసం పినపాక ఎమ్మెల్యే పాయం వినతి





**మణుగూరు సెప్టెంబర్ 6 నవభూమి ప్రతినిధి:** పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శనివారం మణుగూరులో పర్యటించిన ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ సువర్ణ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలలలో పలు గ్రామాలు, పంచాయతీలు, ముఖ్యంగా గిరిజన ప్రాంతాలు రహదారులు లేక రవాణా సౌకర్యాల విషయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. విద్య, వైద్యం, మార్కెట్ వంటి సదుపాయాలను చేరుకోవడం చాలా కష్టంగా మారింది. ఈ క్రమంలో క్రింది రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ ఫారెస్ట్ అనుమతులు రాక గిరిజన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గం లో చాలా గిరిజన గ్రామాలు రహదారులు లేక అభివృద్ధికి నోచుకోవడం లేదని కావున రహదారుల నిర్మాణానికి ఫారెస్ట్ అనుమతులు ఇవ్వవలసిందిగా పి సి సి ఎఫ్ సువర్ణ ని కోరడం జరిగింది. ఆళ్లపల్లి మండలం ఆళ్లపల్లి నుండి వెంకటాపురం వరకు కిచ్చనపల్లి నుండి రాఘవాపురం వరకు ముత్తాపురం నుండి పెద్ద తొగు వరకు కరకగూడెం మండలం బట్టుపల్లి నుండి మామ కన్ను వరకు వీరాపురం నుండి గుండాల వరకు సాయన్నపల్లి నుండి అడవిరామారం వరకు బుద్ధారం నుండి లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ వరకు మర్కోడ్ నుండి అడవిరామారం వరకు మణుగూరు మండలం మణుగూరు మండలంలోని పివి కాలనీ నుండి లింగమంతుల జాతర ప్రదేశానికి పగిడేరు నుండి సమ్మక్క సారలమ్మ టెంపుల్ విప్పలగుంపు వరకు యుపిఎస్ కూనవరం నుండి ఏనీక సర్వయ్య గుంపు వరకు రైల్వే స్టేషన్ మణుగూరు నుండి రాయన్నపేట వరకు బి టి రోడ్డు అశ్వాపురం మండలం ఎలకలగూడెం నుండి మణుబోతులపాడు వరకు గొందిగూడెం నుండి మణుబోతులపాడు వరకు వెంకటాపురం నుండి మామిళ్ల వాయి వరకు బూర్గంపాడు మండలం బూర్గంపాడు మండలంలోని నకిరేపేట నుండి ఉప్పుసాక వరకు ఆర్ అండ్ బి రోడ్ నుండి చెరువు సింగారం వరకు పినపాక రెడ్డిగూడెం నుండి ఆర్ అండ్ బి రోడ్ వరకు అమరారం నుండి తిర్లాపురం ఆర్ అండ్ బి రోడ్ గొట్టెల్లా నుండి ఎచ్చిరెడ్డిపల్లి వరకు బి టి రోడ్డు నిర్మాణాలకు ఫారెస్ట్ అనుమతులు ఇప్పించవలసిందిగా వినతి పత్రం అందచేయడం జరిగింది.

## జర్నలిస్ట్ డే సందర్భంగా పలువురికి ఘన సన్మానం





**బూర్గంపాడు సెప్టెంబర్ 6 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాకలో ప్రెస్ క్లబ్ ఆఫ్ మన బూర్గంపాడు వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు డొంకన చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ డే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా పాకాల దుర్గప్రసాద్ ఐటిసి కాంట్రాక్టర్, మండల కాంగ్రెస్ నాయకులు ఇంగువ రమేష్, పోతిరెడ్డి వెంకటేశ్వర్లు, బాదం రమేష్ రెడ్డి తదితర మండల కాంగ్రెస్ నాయకులు మరియు టిఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత విచ్చేశారు. జర్నలిస్ట్ డే కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ జర్నలిస్ట్ అంటే ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా ఉంటూ ప్రజలను చైతన్యపరచుటలో జర్నలిస్టుల పాత్ర అమోఘమని వ్యాఖ్యానించారు. అనంతరం జర్నలిస్టులను శాలువాతో సత్కరించి జర్నలిస్ట్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి జబర్దస్త్ ఆర్టిస్టులు దొరబాబు, రైజింగ్ రాజు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అదేవిధంగా పవన్ డాన్స్ అకాడమీ భద్రాచలం వారీ నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం ఘనంగా జరగడానికి ప్రతి ఒక్క జర్నలిస్ట్ తన వంతు కృషి చేశాడని అధ్యక్షుడు చంద్రశేఖర్ జర్నలిస్టు మిత్రులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా టీచర్స్ డే, జర్నలిస్ట్ డే వేడుకలు



**గుండాల సెప్టెంబర్ 6 నవభూమి:** ఉపాధ్యాయ దినోత్సవం మరియు జర్నలిస్టు డే గుండాల గ్రామంలో శనివారం వాసవి క్లబ్ గుండాల ఆర్యవైశ్య సంఘం గుండాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం మరియు జర్నలిస్ట్ డేని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుండాల సీఐ ఎల్ రవీందర్ హాజరయ్యారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పాత్రికేయులు పనిచేయాలని కోరారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్ డే, జర్నలిస్టు డేని ఘనంగా నిర్వహించడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ అధ్యక్షులు మానాల శ్రవణ్, గుండాల ఎంఈఓ కే. పార్వతమ్మ టి టి డబ్ల్యూ ఆర్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ కృష్ణయ్య, ఎంపీపీ ఎస్ఎం రమేష్ మానాల ప్రభాకర్, మానాల ఉపేందర్, తవిడిశెట్టి నాగరాజు, తవిడిశెట్టి రాంబాబు, అయిత శ్రీశైలం, అయిత నాగమల్లయ్య, అయిత పూజిత్, గోలి కిరణ్,తాటికొండ వీరన్న, భరత్ మండలంలో పనిచేస్తున్న పత్రిక విలేకరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట కాంప్లెక్సులో ఉత్తమ ఉపాధ్యాయులు

**అశ్వారావుపేట రూరల్ సెప్టెంబర్ 6 నవభూమి:** అశ్వారావుపేట కాంప్లెక్సు పరిధిలోని ఉపాధ్యాయుల పనితీరే వేరు. తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకుంటూ నిరంతరం విద్యార్థి బాగుకోసమే పరితపించే నైజంతో జిల్లా అధికారుల మన్ననలను అందుకుంటున్నారు. విద్యార్థికి ప్రయోగాత్మక బోధనను చేపట్టి విద్యార్థిలోని నైపుణ్యాలను వెలికి తీయడం వీరికి వెన్నతో పెట్టిన విద్య. పట్టణంలోని పలు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు 2025 ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు దక్కాయి. వలపర్ల బాబూరావు,సెకండరీ గ్రేడు టీచర్, చిన్నంశెట్టిబజార్ పాఠశాలలో వినూత్న కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులలో పఠనాశక్తిని పెంపొందిస్తున్నారు. పాఠ్యాంశాలకు అనుగుణంగా ఎప్పటికపుడు వర్క్ షీట్లను పూర్తిచేయించిడం పాఠశాల ఆవరణను మొత్తం విద్యార్థులకు అందుబాటులో ఉండి నేర్చుకునేలా బోధనాభ్యససామాగ్రితో నింపడం , గోడపత్రికలను నిర్వహించడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేసి అవార్డును అందించారు. మోదుగు లక్ష్మయ్య, పాఠశాల సహాయకులు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, అశ్వారావుపేట ఫిజిక్స్ ఉపాధ్యాయునిగా నిరంతర సేవలు అందిస్తూ విద్యార్థులచే ప్రయోగాలు చేయిస్తూ పాఠ్యబోధన చేస్తున్నారు. సహపాఠ్య కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ,విద్యార్థులకు అవసరమైన సైన్సుపరికరాలను అందుబాటులో ఉంచుతూ పాఠశాల అభివృద్ధిలో తనదైనశైలిలో సహకరిస్తూ విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్నారు. వీరి విద్యా సేవలను గుర్తించిన అధికారులు మండల ఉత్తమ ఉపాధ్యయునిగా గుర్తించి సత్కరించారు. కట్టా శ్రీనివాసరావు, పాఠశాల సహాయకులు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, అశ్వారావుపేట గణిత బోధనలో విద్యార్థులకు మెళుకువలను నేర్పుటలో సిద్ధహస్తునిగా పేర్గాంచి విద్యార్థులకు తేలికగా అర్ధమయ్యే విధంగా గణిత బోధన చేస్తూ విద్యార్థుల ఉత్తీర్ణతకు కృషి చేస్తున్నారు. పాఠశాలలో ఏ చిన్న అవసరం వచ్చినా తానే స్వయంగా ఆపనిని చేపట్టి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేయుటలో సహకరిస్తున్నారు. గణిత ఉపాధ్యాయునిగా బోధనా పటిమను గుర్తించి మండల స్థాయి ఉత్తమ పాధ్యాయునిగా అవార్డునందించారు. బొర్రా వెంకట సత్యనారాయణ, సెకండరీ గ్రేడు టీచర్, అశ్వారావుపేట అశ్వారావుపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా సేవలు అందిస్తూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య










పెరగడానికి బడిబాటలో ఉత్తమ ప్రతిభకనబర్చారు. విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపడడానికి చక్కని ప్రణాళికలు చేపట్టి అమలు చేస్తున్నారు. కాంప్లెక్సు కార్యదర్శిగా తోటి ఉపాధ్యాయులకు సహకరిస్తున్నారు. వీరి సేవలను గుర్తించిన అధికారులు మండల ఉత్తమ ఉపాధ్యయునిగా ఎంపిక చేసి పురస్కారమందించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో అశ్వారావుపేట కాంప్లెక్సుకు ప్రత్యేక గుర్తింపు ఉంది. నిరంతరం వినూత్న కార్యక్రమాలను చేబడుతూ విద్యార్థులలో నైపుణ్యాలు పెంపొందించుటలో ఈ కాంప్లెక్సులోని ఉపాధ్యాయుల కృషి అనిర్వచనీయం. గతంలోనే జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులు ఈ కాంప్లెక్సులో ఉండడం తో ఈ కాంప్లెక్సులోని విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలోనే ఎక్కువమంది విద్యార్థులు ట్రిపుల్ ఐ.టి లో సీట్లు సాధించిన ఏకైక పాఠశాలగా అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు గుర్తింపును సాధించి పెట్టుటలో ఈ పాఠశాల ఉపాధ్యయుల కృషి ఎంతైనా ఉంది.

## భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వరరావు అన్నారుగూడెంలో రైతుల పంటల పరిశీలన









**తల్లాడ, నవభూమి, సెప్టెంబర్ 6:** భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా పార్లమెంట్ కన్వీనర్ శ్రీ నంబూరు రామలింగేశ్వర రావు సత్తుపల్లి నియోజకవర్గం పర్యటనలో భాగంగా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో రైతులతో సమావేశమై పంట పొలాలను పరిశీలించారు. ఆయనతోపాటు తల్లాడ మండల మాజీ అధ్యక్షుడు ఆపద వెంకట రామారావు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో ఎకరానికి ఒక కట్ట యూరియా కూడా అందరిని దుస్థితి నెలకొంది వరి పంటలు ఎదగక గిడిన భారీ పోతున్నాయి. ఇప్పటికైనా యూరియా ఇవ్వకపోతే మేము పెట్టిన పెట్టుబడి మాకు తిరిగిరాని పరిస్థితి వస్తుందని ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల మేమంతా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై స్పందిస్తూ శ్రీ నంబూరి రామలింగేశ్వర రావు ఇలా అన్నారు కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు తగినంత యూరియా సరఫరా చేసిన రాష్ట్ర ప్రభుత్వం దానిని రైతులు అందించకుండా నల్ల బజారుకు మళ్ళించడం వల్లే ఈరోజు రైతులు రోడ్లమీదకు రావాల్సి పరిస్థితి వచ్చిందన్నారు. ఖమ్మం జిల్లాలో అత్యధిక వరి సాగు జరిగి సత్తుపల్లి నియోజకవర్గం లో ముఖ్యంగా 20,000 ఎకరాలు పైగా వరి సాగు ఉన్న తల్లాడ మండలంలో నే ఈ విధమైన యూరియా కొరత రావడం ప్రభుత్వ దుర్వ్యవస్థకు నిదర్శనం. రైతులను మోసం చేయడమే కాకుండా తమ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు రాష్ట్ర వ్యవసాయ మంత్రి కేంద్రం పై ఆరోపణలు చేయడం. అసభ్యకరమైన రాజకీయ నాటకం తప్ప మరొకటి కాదన్నారు. రైతులను వంచించే ఈ ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరని, ఇప్పటికైనా తక్షణమే యూరియా సరఫరా చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన తీవ్రంగా డిమాండ్ చేశారు. అనంతరం ఆయన తల్లాడ వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని సందర్శించి అధికారులు కలిసి రైతులకు పారదర్శకంగా యూరియా పంపిణీ చేయాలని సూచించారు. ఏ గ్రామానికి యూరియా వచ్చిందో ఆ గ్రామంలో రైతులకు పంపిణీ చేయాలని తెలిపారు. రైతుల ప్రయోజనాలను కాపాడడంలో ప్రభుత్వం విఫలమైతే, బిజెపి రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు, ఆందోళన చేపడుతుంది. రైతు భవిష్యత్తు దెబ్బతినే పరిస్థితులను మేము ఎట్టి పరిస్థితుల్లో సహించమ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల మాజీ అధ్యక్షుడు ఆ పతి వెంకట రామారావు, మండల ప్రధాన కార్యదర్శి పెరిక కిరణ్, ఓ బి సి మోర్చా మాజీ అధ్యక్షుడు వాడవల్లి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి తమ్మిశెట్టి కృష్ణ, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# దాసరి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి నవరాత్రుల ఉత్సవాలు



**రుద్రంపూర్ సెప్టెంబర్ 6 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హౌసింగ్ బోర్డ్ కాలనీ యందు శ్రీ సిద్ధి వినాయక గణపతి నవరాత్రి ఉత్సవాలను దాసరి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదపూజ కార్యక్రమాలు ఘనంగా జరిపించారు. ఈ ఉత్సవాల్లో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు చిన్ని, సిపిఐ జిల్లా నాయకులు సాబిర్ పాషా, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ దూదిపాల సుజాత, దూదిపాల చంద్రకాంత్, చుంచుపల్లి మండల నాయకులు వాసిరెడ్డి మురళి, దుర్గరాశి వెంకన్న, చావా మధు, హౌసింగ్ బోర్డ్ కాలనీలో జరిగిన అన్న ప్రసాద్ కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామివారి ఆశీస్సులను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఐ పార్టీ నాయకులు దాసరి కిరణ్ కుమార్, నవరాత్రి కమిటీ సభ్యులు కట్టా సత్యనారాయణ, కాసు తులసీరామ్, వడ్లమూడి రవిచంద్ర, గారినేని మణిదీప్, పొన్నపు మోహన్ రెడ్డి, అజ్మీరా విజయ్ ఇతర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మైనారిటీ బాలికల పాఠశాలలో డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్ట్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం




**అశ్వారావుపేట టౌన్ సెప్టెంబర్ 6 నవభూమి:** అశ్వారావుపేట పట్టణం నందు గల తెలంగాణ మైనారిటీ బాలికల పాఠశాల యందు డేటా ఎంట్రీ ఆపరేటర్ డి. ఇ. ఓ పోస్టు ఔట్సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయుటకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ సంగీత శనివారం ప్రకటన ద్వారా తెలిపారు. అర్హత కలిగి ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోగలరని కోరారు. అర్హత డిగ్రీ కంప్యూటర్ పి.జి.డి.సి.ఏ సర్టిఫికెట్లతో పాటు అనుభవం గల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. అభ్యర్థులు దరఖాస్తులతోపాటు బయోడేటా తో పాటు విద్యార్హత కలిగిన పత్రాలు, ఆధార్ కార్డు జిరాక్స్, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫొటోస్ నేరుగా పాఠశాలలో ఈనెల 8.9.2025 నుండి 12.9.2025 వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సమర్పించగలరని కోరారు. ఇతర వివరాలకు ఈ ఫోన్ :7337233879 నెంబరు సంప్రదించగలరు.

# మౌలాలి డివిజన్‌లో బిఆర్ఎస్ నేత జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించిన బిజెపి నేత

**మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి :** పార్టీ నాయకుల మధ్య శాశ్వత మిత్రత్వం – శాశ్వత శత్రుత్వం అంటూ ఏదీ ఉండదని మరోసారి నిరూపీతమయ్యింది .వారు ఇరువురు మంచి స్నేహితులైనప్పటికీ వారి వారి పార్టీలు వేరుగా ఉన్నాయి. ఈ అరుదైన సంఘటన శుక్రవారం సాయంత్రం ఆవిష్కృత మయింది మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని మౌలాలి డివిజన్ కు చెందిన బి ఆర్ ఎస్ నాయకుడు మారెడ్డి రాజశేఖర్ రెడ్డి జన్మదినం శుక్రవారం కావడంతో తన మిత్రుడు బిజెపి నేత జక్కుల కిరణ్ ముదిరాజ్ రాజశేఖర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ ను రాజశేఖర్ రెడ్డి చేత కట్ చేయించి తన మిత్రులందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బహిరంగంగానే జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఫ్లెక్సీలను కూడా ఏర్పాటు చేయటం అందరు దృష్టిని ఆకర్షించింది.

# మణుగూరులో జర్నలిస్టులను ఘనంగా సన్మానించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు








**మణుగూరు సెప్టెంబర్ 6 నవభూమి ప్రతినిధి:** మణుగూరు లో శనివారం స్థానిక సి ట్రైప్ ఇల్లందు గెస్ట్ హౌస్ లో జరిగిన జర్నలిస్టు వేడుకలకు ముఖ్యఅతిథిగా పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. జర్నలిస్ట్ వేడుకలకు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మణుగూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిండిగ వెంకట్ అధ్యక్షత వహించగా సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, మణుగూరు డిఎస్పి రంగా రవీందర్ రెడ్డి, మణుగూరు తాసిల్దార్ నరేష్, మండల డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్, అన్ని శాఖల ఉన్నత అధికారులు హాజరయ్యారు. మీడియా అంటే ప్రభుత్వంలో ఒక భాగం అని, అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగే పదవిలో ఉన్న ప్రజాప్రతినిధులు లా అండ్ ఆర్డర్ కాపాడే పోలీస్ రెవెన్యూ వ్యవస్థ న్యాయాధికారులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా భాగస్వామ్యంతో ప్రభుత్వాలు ముందుకు సాగుతాయని మీ పాత్ర సమాజంలో అతి ముఖ్యమైనదని సమాజానికి ప్రభుత్వానికి వారదలుగా నిలుస్తూ అందిస్తున్న సేవలను పలువురు కొనియాడారు కార్యక్రమంలో భాగంగా మణుగూరు ప్రెస్ క్లబ్లో సభ్యులుగా ఉన్న విలేకరులను సన్మానించారు. మణుగూరు ప్రెస్ క్లబ్ మిగతా ప్రెస్ క్లబ్బులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తూ రెండు సంఘాలు కలిసి పనిచేస్తున్న తీరు, అదేవిధంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి మార్త శ్రీనివాస్, ట్రెజరర్ షబ్బీర్ భాషా తో పాటు మీడియా మిత్రులు పాల్గొన్నారు

# జమలాపురం పాఠశాల హెడ్మాస్టర్‌కు జిల్లాస్థాయి హెడ్మాస్టర్ అవార్డు

**ఎర్రుపాలెం,నవభూమి,సెప్టెంబర్ 6:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జమలాపురం ప్రధానోపాధ్యాయురాలు నాగులంచ జ్యోతి శ్రీ జిల్లా స్థాయి హెడ్మాస్టర్ గా అవార్డు అనుకున్నారు.సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ మరియు విద్యాశాఖ అధికారి శ్రీజ చేతులమీదుగా జిల్లా స్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయు రాలిగా అవార్డును స్వీకరించారు.వీరికి ఈ అవార్డును మండల స్థాయిలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన పాఠశాల హెడ్మాస్టర్ గా ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జ్యోతి శ్రీ మాట్లాడుతూ ఈ అవార్డుకు ఉపాధ్యాయుల సమిష్టి కృషి,గ్రామ పెద్దలు,విద్యార్థుల తల్లిదండ్రుల సహకారము వల్లనే సాధ్యమైందని తెలిపారు.ఈ సంవత్సరం కూడా గ్రామ పెద్దలు అందరి సహకారము పాఠశాలకు అందజేయని కోరారు.ఈ విద్యా సంవత్సరం10వ తరగతిలో విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు అవుటకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎంను, పాఠశాల ఉపాధ్యాయులు ,గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు



# వ్యవసాయ కళాశాలను సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ






**అశ్వారావుపేట టౌన్ సెప్టెంబర్ 6 నవభూమి:** స్థానిక అశ్వారావుపేటలోని వ్యవసాయ కళాశాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ సౌరబ్ శర్మ విచ్చేశారు. ముందుగా కళాశాల భోదన సిబ్బందితో ముఖాముఖి చేస్తూ కళాశాల కార్యచరణ, కళాశాల యొక్క స్థాపన, అభివృద్ధి మరియు వ్యవసాయ విద్యార్థుల కోర్సులు, వారికి భవిష్యత్తులో ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాల గురించి తెలుసుకున్నారు. ఆ తరువాత కళాశాలలో కీలక పాత్ర పోషిస్తున్న వ్యవసాయ క్షేత్రాలను అన్నింటిని చూసి కళాశాల సిబ్బందిని అభినందించారు. వ్యవసాయ మరియు ఉద్యాన పంటల్లో అంతర పంటల సాగు, పంటల వైవిధ్యం, నూతన సాంకేతికతను అందిపుంచుకుంటూ విద్యార్థులకు బోదన చేయడం, క్షేత్రస్థాయి అనుభవాన్ని పెంపొందిస్తాయని కొనియాడారు. ఈ కళాశాల క్షేత్ర దర్శనలో మామిడి దేశ, విదేశ వంగడాల గురించి తెలుసుకోవడం, కొబ్బరిలో వివిధ అంతర పంటలు సాగు, క్షేత్రాల్లోని ప్రతి పంటకు క్యూఆర్ సంకేతికత జోడించి వ్యవసాయ విద్యని ఎంతో ఆసక్తికరంగా తెలియ జేసిన విధానాన్ని అభినందించారు. వ్యవసాయంలో రైతులు కేవలం సాంప్రదాయ పద్ధతుల్లో కాకుండా ఆధునిక పద్దతుల్లో పంటల సాగు చేయాలని, అదనపు ఆదాయం కోసం నూతన సాంకేతికతను అవలంభించాలని కోరారు. ఆ తరువాత, జీవనియంత్రన పరిశోధనశాల, పుట్టగొడుగుల పరిశోధనశాల, భూసార పరీక్ష కేంద్రం వీక్షించి, నాలగవ సంవత్సర విద్యార్థులు చేస్తున్న కార్యచరణ ను పరిశీలించారు.

కళాశాల ఇంచార్జ్ అసోసియెట్ డిన్ డాక్టర్ ఐ. వి. శ్రీనివాసరెడ్డి, కళాశాల బోధన సిబ్బంది డాక్టర్ ఎమ్. రాంప్రసాద్, డాక్టర్ కె.శిరీష , డాక్టర్ టి.శ్రావన్ కుమార్, డాక్టర్ డి. స్రవంతి, డాక్టర్ జాంబమ్మ, డాక్టర్ జెమీమ, డాక్టర్ దీపక్ రెడ్డి పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడిలోకి గణపయ్య

### కోలాట నృత్యాలు, డప్పుల మోతలు, సన్నాయి మేళాలతో కదలిన గణనాధులు

### మున్నేరుకు ఉవ్వెత్తున సాగిన శోభయాత్ర

**ఖమ్మం, నవభూమి సెప్టెంబర్ 6:** ఖమ్మం నగరంలో వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలలో కొలువుతీరి పది రోజులుగా ప్రత్యేక పూజలు అందుకున్న గణనాధులు శనివారం తన తల్లి గంగమ్మ ఒడిలోకి చేరాయి. వాడ వాడలా మేళ తాళాలు, డబ్బుల మోతలు, కోలాట బృందాల నృత్యాలు వివిధ వేషధారణలతో పురుషులు, మహిళలతో పాటు చిన్నారులు పెద్ద ఎత్తున శోభాయాత్రలో పాల్గొని మున్నేరు వద్ద గంగమ్మ ఒడిలోకి చేరిన గణనాధులకు ముగింపు పలికారు. మున్నేరు వద్ద ఎటువంటి ఆటంకాలు కలగకుండా క్రేన్లను ఏర్పాటు చేసి ఒక్కొక్క వినాయకుడిని ఎంతో భద్రతగా గంగమ్మ ఒడిలోకి కలిపేందుకు సిబ్బంది సహకరించారు. ఖమ్మం నగరంలో మున్నేరు నది, వెంకటగిరి బ్రిడ్జి, ధంసలాపురం మూడు ప్రాంతాలలో ఏర్పాటుచేసిన గణేష్ నిమజ్జన కార్యక్రమానికి పోలీస్ శాఖ పెద్ద ఎత్తున బందోబస్తు నిర్వహించారు. శోభయాత్రలో పాల్గొని మున్నేరు వద్ద జరుగుతున్న నిమజ్జన కార్యక్రమాన్నీ వీక్షిచ్చేందుకు తరలివచ్చిన వేలాది మంది భక్తులు బై బై గణేశ వెళ్లి రావయ్యా గణేశా అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ భక్తి భావనను చాటుకున్నారు.

**బ్రహ్మంగారి మండపంలోని బాల గణేష్ నికి ఘనమైన వీడ్కోలు**

ఖమ్మం నగరం బోనకల్లు రోడ్డు లోని బ్రహ్మంగారి దేవాలయంలో ఏర్పాటు చేసిన బాల గణేష్ కి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనమైన వీడ్కోలు పలికారు. గత 10 రోజులగా విశిష్ట పూజలు అందుకున్న గణనాథుడు శనివారం దమసలాపురం వద్ద ఏర్పాటుచేసిన మున్నేరు నదిలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. డప్పుల మోతలు, కోలాట నృత్యాలు, చిన్నారుల డాన్సులు మధ్య గణనాథుడు గంగమ్మ ఒడిలో ఒదిగాడు. ఆలయ కమిటీ చైర్మన్ నేలకొండ వీరాచారి పర్యవేక్షణలో సాగిన బాల గణేష్ శోభాయాత్రలో వైస్ చైర్మన్ నంచర్ల జనార్ధనా చారి, కోశాధికారి నాగార్జున బ్రహ్మం, వేదాస్ జిల్లా అధ్యక్షులు చెన్నోజు పుల్లయ్య చారితో పాటు కమిటీ బాధ్యులు పాల్గొన్నారు











## బుడుగు బజార్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో

# మహా అన్న ప్రసాద కార్యక్రమం

- ముఖ్య అతిథులుగా ప్రారంభించిన సీఐ అశోక్ రెడ్డి
- ఎంపీడీవో ముత్యాలరావు మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత
- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య







**అశ్వాపురం సెప్టెంబర్ 6 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రం బుడుగు బజార్ లో వినాయక చవితిని పురస్కరించుకొని రైతులు, రైతు కూలీలు, యువకులు ఏర్పాటు చేసిన వినాయక చవితి వేడుకలలో భాగంగా శనివారం మహా అన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి, ఎంపీడీవో ముత్యాలరావు, మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో ముందుగా గణనాథుడి ప్రత్యేక పూజలో పాల్గొని ఆ ఏకదంతుడికి ధూప దీప నైవేద్యాలతో కుడుములు, ఉండ్రాళ్ళు, అటుకులు, ఎలక్కాయ, పులిహోర, రకరకాల పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, పాడిపంటలతో తులతూగాలని ప్రార్థించారు. అనంతరం మహా అన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా మహిళలు పిల్లలు పెద్దలు కుటుంబ సభ్యులతో వినాయకుడి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ... వినాయక చవితి పండగ నేపథ్యంలో ధన, వస్తు రూపంలో సహాయ సహకారాలు అందించిన దాతలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. తరువాత జరిగిన లడ్డు యాలం పాటలో లో కొల్లి కోటయ్య 25 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి బిక్షమయ్య, రాయల ప్రసాద్, మల్లెల నరేష్, మేడ వెంకటేశ్వరరావు, ఈదర సత్యనారాయణ, ఆర్ఆర్ వెంకన్న, రామకృష్ణ, నీలం సురేష్, తోడేటి వెంకటేశ్వర్లు, దేవ బత్తిన రామకృష్ణ, కోటి మహేష్, పాకాల పాటి సందీప్, సిలివేరు హనుమంతు, గద్దె ప్రసాద్, సభినేని వీరభద్రం,బొజ్జ ఉపేందర్, బొజ్జ కృష్ణ, గాదె శీను,మల్లెల రాము, ఓరుగంటి నారాయణ, సిలువేరు చంద్రయ్య, చావా ప్రవీణ్ , బుడుగు బజార్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## టర్మినేట్ అయిన 43 మంది జేఎంఈటీ ట్రైనీల జీవితాల్లో వెలుగులు

- పునర్నియామకానికి ఉత్తర్వులు జారీ
- క్రమశిక్షణతో పనిచేస్తూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని
- సీఎండీ బలరామ్ సూచన



**కొత్తగూడెం సెప్టెంబర్ 6 నవభూమి ప్రతినిధి:** సింగరేణి సంస్థలో జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలుగా (జేఎంఈటీ) చేరి వివిధ కారణాలతో టర్మినేట్ అయిన 43 మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి వీలుగా సింగరేణి యాజమాన్యం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. సంస్థ ఛైర్మన్,ఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు వారికి మరొక అవకాశాన్ని కల్పించేలా ఉత్తర్వులు విడుదల అయ్యాయి. గతంలో వీరంతా విధులకు గైర్హాజరు కావడం, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించకపోవడం వల్ల విధుల నుంచి తొలగించడం జరిగింది. అయితే వీరిని తిరిగి విధుల్లోకి తీసుకునే అంశంపై ఇటీవల డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్, సింగరేణి యాజమాన్యం, గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియూసి) కు మధ్య త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. ఈ నేపథ్యంలో వీరిని తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి వీలుగా యాజమాన్యం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా టర్మినేట్ అయి పునర్ నియామకం పొందుతున్న 43 మంది జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలకు ఇది తాజా నియామకంగా గుర్తించడం జరుగుతుంది. వీరంతా సంస్థ ఏర్పాటు చేసే హై పవర్ కమిటీ ముందుకు వెళ్లి తమ వివరాలు, ఓవర్ మెన్ సర్టిఫికెట్, గ్యాస్ టెస్టింగ్ ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్లు మొదలైనవి సమర్పించవలసి ఉంటుంది. అనంతరం ఆ కమిటీ సూచన మేరకు మెడికల్ ఫిట్ నెస్ పరీక్షలకు హాజరు కావాల్సి ఉంటుంది. దాని ఆధారంగా ప్రాథమిక అపాయింట్మెంట్ ఆర్డర్లు జారీ చేస్తారు. తిరిగి ఉద్యోగంలో చేరిన జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలు తమ మొదటి సంవత్సరంలో తప్పనిసరిగా కనీసం 190 మస్టర్లకు తగ్గకుండా విధులు నిర్వహించాలి. మరో అవకాశం రావడం అదృష్టం.. కష్టపడి పనిచేయండి ఈ ఒప్పందం ప్రకారం 24.07.2025 నాటికి టర్మినేట్ అయిన జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీల (జేఎంఈటీ) వయసు 45 సంవత్సరాల కంటే తక్కువ ఉండి, హైపర్ కమిటీలో దరఖాస్తు చేసుకొని మెడికల్ టెస్టులలో ఫిట్ అయినవారికి జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీ జే ఎం ఈ టి టీ అండ్ ఎస్ గ్రేడ్ – సి గా పునర్నియామక పత్రాలను త్వరలో అందజేస్తామని సింగరేణి సంస్థ ఛైర్మన్ %డ% మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ తెలియజేశారు. తిరిగి ఉద్యోగాల్లో చేరుతున్న వీరంతా క్రమశిక్షణతో పనిచేసి వచ్చిన మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పోటీ మార్కెట్ లో ఉద్యోగాలను సాధించడం అతి కష్టంగా ఉంటోందని, అలాంటి సమయంలో ఒకసారి తొలగింపునకు గురైనప్పటికీ మరో విలువైన అవకాశం ఇస్తున్న కంపెనీకి ఉత్తమ సేవలు అందించాలని కోరారు.

# అశ్వరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకం కొరకు ప్రకటన



**అశ్వారావుపేట టౌన్ సెప్టెంబర్ 6 నవభూమి:** అశ్వరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు చేసేందుకుగాను అతిథి అధ్యాపకుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా ఎన్ గోపి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర కళాశాల కమిషనర్ గారి ఆదేశాలు మేరకు 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఖాళీగా ఉన్న పొలిటికల్ సైన్స్ (01),కామర్స్ (01), ఎకానామిక్స్(01), హిస్టరీ (01)కెమిస్ట్రీ (01)బోటనీ (01)విభాగాలలో అతిథి అధ్యాపకుల నియామకాలు 11-09-2025నాడు ఉదయం 10 గంటల నుంచి శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ ప్రభుత్వ కళాశాల కొత్తగూడెం ప్రాంగణంలో ఇంటర్వ్యూ ద్వారా నిర్వహించబడునని తెలియజేశారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో 55 శాతం మార్కులు, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు 50% మార్కులు ఉండాలని అన్నారు. నెట్ సెట్ పీహెచ్ డి కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 09 సాయంత్రం నాలుగు గంటల లోపు తమ పూర్తి బయోడేటాతో పాటు జతచేసిన సర్టిఫికెట్స్ అప్లికేషన్ ను జే వి ఆర్ ప్రభుత్వ కళాశాల సత్తుపల్లి నందు సమర్పించగలరని తెలిపారు .

# జయనగర్ కాలనీలో నిమజ్జనం సందడి

**ఖమ్మం, నవభూమి, సెప్టెంబర్ 6 :** ఖమ్మం జయనగర్ కాలనీ లో ని ఆదిత్య ఇంక్లేవ్ కుటుంబాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాదుడు నవరాత్రులు పూజల అనంతరం శనివారం శోభయత్ర తో సమీప చెరువులో నిమర్జనం చేశారు. మేళతాలాలతో నృత్యలు చేస్తూ పలు విధుల గుండా శోభాయాత్ర సాగింది పిల్లలు, పెద్దలు, కుటుంబాల సమేతంగా ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక రుద్రమదేవి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ కమిటీ సభ్యులు మోహన్ రావు, రామారావు, రాగిణి తదితరులు పాల్గొన్నారు.







# కట్టుదిట్టమైన భద్రత మధ్య ప్రశాంతంగా కొనసాగుతున్న నిమజ్జనం

## ■ పోలీస్ కమిషనర్ సునీల్ దత్







**ఖమ్మం క్రైం, నవభూమి, సెప్టెంబర్ 6** కట్టుదిట్టమైన పోలీసు భద్రత మధ్య జిల్లాలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా కొనసాగుతోందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పోలీసు, విద్యుత్, మున్సిపల్, ఆర్ అండ్ బి, వైద్య, పంచాయతీ, ఫైర్, రెవెన్యూ, మత్స్యాశాఖ తదితర శాఖల అధికారుల ప్రణాళికాబద్ధంగా చేపట్టిన చర్యలతో ఇప్పటికే వందలాది వినాయక విగ్రహాలు గంగమ్మ ఒడిని చేరాయని తెలిపారు. శోభాయాత్ర ప్రారంభమైన అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, నగరపాలక కమిషనర్ అభిషేక్ అగస్త్య కల్వవోడ్డు మున్నేరు ఘాట్ ను సందర్శించారు. శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ ఎత్తున పోలీసు బలగాలను మోహరించి అడుగడుగునా యాత్ర సాగుతున్న తీరును సీనియర్ పోలీసు అధికారులు అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావు లు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ కిందిస్థాయి సిబ్బందికి దిశానిర్దేశం చేస్తున్నామని తెలిపారు. ప్రతి గణేష్ మండపానికి పోలీసు శాఖ వరుస సంఖ్య కేటాయించగా అందుకు అనుగుణంగా రూట్ మ్యాప్ అనుసరించి పోలీసులు సూచించిన ప్రకారం శోభాయాత్రలో విగ్రహాలు ముందుకు సాగుతున్నాయని అన్నారు. శాంతి భద్రతల విఘాతం కలగకుండా ముందుగానే ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సుమారు 500 మంది పోలీసులతో భారీ బందోబస్తు కొనసాగుతుందని పేర్కొన్నారు. సామన్య ప్రయాణికులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లేందుకు వీలుగా ట్రాఫిక్ పోలీస్ సిబ్బందితో పకడ్బందిగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రకాష్ నగర్ మున్నేరు వద్ద అడిషనల్ డీసీపీ కుమారస్వామి బందోబస్త్ పర్యవేక్షిస్తున్నారు.

# ప్రణాళికతో పటిష్ట బందోబస్తు





**ఖమ్మం క్రైం, నవభూమి, సెప్టెంబర్ 6 :** అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రణాళికతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గణేష్ నిమజ్జనం, బందోబస్తులో పోలీస్ విధివిధానాలపై అవగాహన కార్యక్రమాన్ని నగరంలోని వాసవి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.

ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ .. నిమజ్జనం సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లతో ఏ చిన్న సంఘటనకు అస్కారం లేకుండా భక్తులు/సందర్శకులు క్షేమంగా తిరిగి వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్త్ నేపథ్యంలో సిబ్బందికి అప్పగించిన భాద్యతలు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. విధ్యుత్ శాఖ, మున్సిపల్ , పంచాయతీ రాజ్ , మత్యశాఖ అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా నిమజ్జనం కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందిగా ట్రాఫిక్ నిర్వహణ వుండాలని అన్నారు. ఊరేగింపు, నిజమజ్జనాల సమయంలో మద్యం సేవించడం, సాధారణ జన జీవనానికి ఇబ్బంది కలిగించడం, ఆధ్యాత్మిక వాతావరణాన్ని కలుషితం చేసే విధంగా ప్రవర్తించడం వంటి చర్యలు జరగకుండా అప్రమత్తంగా వుండాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు, నిజమజ్జనాల నిర్వహణపై మార్గదర్శకాలు పాటించాలని స్పష్టం చేశారు. భక్తులు, నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకూ తావు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి, ఏసీపీ సంబారాజు, సుశీల్ సింగ్, సిఐ కరుణాకర్ పాల్గొన్నారు.

# డాక్టర్ అందుబాటులో లేక రోగుల అవస్థలు





**గుండాల సెప్టెంబర్ 6 నవభూమి:** గుండాల మండలం కేంద్రం లో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ అందుబాటులో లేక రోగులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రవేట్ క్లినిక్ మోజులో ప్రభుత్వ వైద్యాని నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. స్థానికంగా ఉండకపోవడం, దూరం నుండి రాకపోకలు కొనసాగించడం మూలంగా గుండాల ఆసుపత్రి లో రోగులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. గతం లో సీరియస్ పెషేంట్ వచ్చే సమయానికి డాక్టర్ అందుబాటులో లేక ప్రాణాలు పోయిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. సరైన మందులు డాక్టర్ లేక గుండాల ఆసుపత్రి లో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. డాక్టర్ నిర్లక్ష్యంపై ఉన్నత అధికారులు కు ప్రజలు చాలా సార్లు పిర్యాదు చేసిన పట్టించుకునే స్థితిలో లేరు. గుండాల ఆసుపత్రి లో వైద్య సిబ్బంది డాక్టర్ మందులు రోగులకు అందుబాటులో ఉండాలని ప్రజలు కోరుతున్నారు

# ఉప్పల్ పరిధిలో గణపతి మండపాలలో ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ నాయకులు



**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ నియోజకవర్గంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. న్యూ విజయపురి కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ పిల్లి నాగరాజు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద, అలాగే ఓల్డ్ రామంతపూర్ ముత్యాల యోగి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు,ఉప్పల్ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ సర్వే మురళి గౌడ్,విశ్వకర్మ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బోజు బిక్షపతి చారి పాల్గొన్నారు.వారు భక్తులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "ప్రతి ఇంటా గణనాథుని కృప ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు.భక్తుల ఉత్సాహంతో గణనాథుని మండపాలు భక్తి శ్రద్ధలతో మార్మోగాయి.

# ఉప్పల్ భగాయత్‌లో లడ్డు వేలంలో 3 లక్షల 45 వేల రూపాయలు పలికిన గణేష్ లడ్డు



**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ హెచ్ఎండిఏ లేఔట్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వినాయకుని వద్ద 11 రోజులు విశిష్ట పూజలందుకున్న గణేష్ లడ్డు వేలం పాటలో 3 లక్షల 45 వేలకు లేఔట్ లోని ఆరంజ్ ఆర్ధ అపార్ట్మెంట్ వాసులు దక్కించుకున్నారు.ఈ సందర్భంగా లేఅవుట్ వాసులందరూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు

# జాగృతిలో బీసీ నాయకుల చేరికలు

**ఉప్పల్ -నవభూమి:** తెలంగాణ జాగృతిలో బీసీ నాయకుల చేరికలు ప్రారంభమయ్యాయి.2001 నుంచి కేసీఆర్ వెంట తెలంగాణ ఉద్యమంలో నడిచిన మాజీ కార్పొరేటర్ గోపు సదానందం, సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోల శ్రీనివాస్, అరె కటిక సంఘం సురేందర్ తమ అనుచరులతో కలిసి జాగృతిలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేస్తున్న కృషిని గుర్తిస్తూ, జాగృతిలో చేరినట్లు తెలిపారు.జాగృతిలో చేరిన నాయకులు, తమ అనుచరులతో కలిసి భవిష్యత్తులో బీసీ సమాజ హక్కుల కోసం బలంగా పోరాడతామని స్పష్టం చేశారు.



# పల్లె రహదారుల అభివృద్ధిలో కొత్తగూడెం నియోజకవర్గం ఆదర్శం

- రూ.16.05కోట్లు మంజూరుతో గ్రామీణ రహదారులకు మహర్దశ
- విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం సెప్టెంబర్ 6 నవభూమి ప్రతినిధి:** పల్లె రహదారులను అభివృద్ధి చేయడంలో, ప్రజలకు కనీస మౌలిక వసతుల కల్పనలో కొత్తగూడెం నియోజకవర్గం ఆదర్శమని, వివిధ పథకాలలో మంజూరైన నిధులతో ఇప్పటికే గ్రామీణ అనుసంధాన రోడ్లు, ప్రధాన రహదారులు పూర్తిచేశామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. జర్నలిస్టు డే సందర్భంగా శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసిన అనంతరం, పాత్రికేయులను శాలువాలతో సన్మానించారు. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ గ్రామీణ రహదారులు, పట్టణ అంతర్గత రహదారులు, వంతెనల నిర్మాణంపై ప్రత్యేక ద్రుష్టి సారించామని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖా ద్వారా నియోజకవర్గంలో ఐదు హైలెవల్ వంతెనలు, 5.90కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి పరిపాలనా అనుమతులు లభించాయని, ఇందుకోసం రూ.16.05కోట్ల నిధులు మంజూరయ్యాని తెలిపారు. ఈ నిధులతో లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని పెద్దతండా-మాన్యతండా మధ్య రూ.1.80కోట్ల వైతం హైలెవల్ వంతెన, హేమచంద్రాపురం-అనిశెట్టిపల్లి వరకు రెండు కిలోమీటర్ల మేర బిటి రోడ్డు, హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం, చుంచుపల్లి-చిట్టిరామవరం వరకు 2.70కిలోమీటర్ల మేర బిటి రోడ్డు, హైలెవల్ వంతెన, పాతకొత్తగూడెం బైపాస్-పెనుబల్లి మధ్య హైలెవల్ వంతెన, సుజాతనగర్ మండల పరిధిలోని సీతంపేట-అంజనాపురం వరకు 1.20బిటి రోడ్డు, హైలెవల్ వంతెన వంతెన నిర్మాణం చేపడతామని, త్వరలో పనులు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. విలేకర్ల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, జి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర మరువరానిది

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి, వారి రుణం తీర్చుకుంటా
- పాల్వంచ ప్రెస్ క్లబ్‌లో ఘనంగా జర్నలిస్ట్ డే వేడుకలు



**పాల్వంచ సెప్టెంబర్ 6 నవభూమి ప్రతినిది:** సమాజంలో జర్నలిస్టుల పాత్ర మరువరానిదని, ఎంత చేసిన అది వారికి తక్కువేనని కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్బురామ్ అధ్యక్షతన నిర్వహించిన జర్నలిస్ట్ డే వేడుకలలో కూనంనేని ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన పాల్వంచ ప్రెస్ క్లబ్ లో సుమారు రెండు గంటలపాటు విలేఖరులతో గడిపారు. ఎంఎల్ఏ కేక్ కట్ చేసి పాత్రికేయులందరికి పంపిణి చేసిన అనంతరం జర్నలిస్ట్ డే శుభాకాంక్షలు అందచేశారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ జర్నలిస్టు మిత్రులందరూ తనకు ఎంతో అండదండగా నిలిచి, సహాయ సహకారలు అందించారని, వారందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి రుణం తీర్చుకుంటానన్నారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఇటు ప్రజలకు, అటు ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా నిలిచి, అనేక ప్రజా సమస్యలను గుర్తించి, వార్తల రూపంలో ప్రభుత్వం దృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. పాల్వంచ లో జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత తనదని అన్నారు. త్వర లోనే జర్నలిస్టులందరికీ స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ప్రెస్ క్లబ్ లో ఉన్న పాత్రికేయు లందరిని పేరు- పేరున పిలిచి శాలువాతో సన్మానించారు. అనంతరం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు జైనుల్లాబుద్ధిన్, గౌరవ సలహాదారులు రాళ్ల బండి కృష్ణమూర్తి, పాల్వంచ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అబ్బు రామ్, లెనిన్, ఉపాధ్యక్షులు జగదీష్, సహాయ కార్యదర్శి దారా శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ భాష, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సిపిఐ రూరల్ మండల అధ్యక్షులు పూర్ణ ల తో పాటు ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





